నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

రగులుతున్న లాస్ ఏంజెలెస్

ఇమ్మిగ్రేషన్ దాడులకు వ్యతిరేకంగా భారీ నిరసనలు

సెల్ఫ్ డ్రైవింగ్ కార్లకు నిప్పుపెట్టిన ఆందోళనకారులు › 11

నిరసనకారులపై టియర్‌గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 10.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 15 ‖ సంచిక (Issue): 5 ‖ వెల (Price) రూ.6.50 | చతుర్దశి

మంగళవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-50. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి పగలు 11-36 తదుపరి పౌర్ణమి. నక్షత్రం: అనురాధ సాయంత్రం 6-02 వరకు. వర్జ్యం: రాత్రి 12-06 నుంచి రాత్రి 1-51 వరకు. రాహుకాలం: పగలు 3-32 నుంచి సాయంత్రం 5-10 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-19 నుంచి ఉదయం 9-11 వరకు. అమృతకాలం: ఉదయం 6-32 నుంచి ఉదయం 8-18 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

నిజాలు చెప్పిన.. రుజువులిచ్చిన!

సీడబ్ల్యూసీ, వ్యాప్కోస్ సూచించినందుకే మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు

ఘోష్ కమిషన్ ముందు కాళేశ్వరంపై కుండబద్దలు కొట్టిన హరీశ్

సోమవారం పీసీ ఘోష్ కమిషన్ విచారణకు ముందు బీఆర్‌కే భవన్ వద్దకు భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి హరీశ్ అభివాదం

- తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర అంగీకరించలేదు
- అనేక చర్చల తర్వాతే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీ డిజైన్
- మొత్తం ఏడు లింకుల్లో మారింది ఒక్క లింక్ మాత్రమే!
- నీటిలభ్యత లేమి, సాంకేతిక సమస్యలతోనే స్థలం మార్పు
- సబ్ కమిటీ, రిటైర్డ్ ఇంజినీర్ల నివేదికల ఆధారంగా నిర్ణయం
- ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా కార్పొరేషన్
- నిధులు సమీకరించి సత్వరం నీళ్లివ్వాలన్నదే కేసీఆర్ ధ్యేయం
- బరాజ్ లొకేషన్ల మార్పు.. పనుల బాధ్యత ఇంజినీర్లదే..
- కాళేశ్వరం కమిషన్ ఎదుట ఇరిగేషన్ మాజీ మంత్రి హరీశ్
- 40 నిమిషాలపాటు విచారణ.. 20 ప్రశ్నలకు జవాబులు
- ప్రశ్నలన్నింటికీ ఆధారాలతో సవివరంగా సమాధానం
- క్యాబినెట్ నిర్ణయాలు, కేంద్ర సంస్థల లేఖలూ అందజేత
- రాజకీయ దురుద్దేశంతోనే కమిషన్ ఏర్పాటు: హరీశ్
- విచారణ అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ

కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ విచారణకు మాజీ నీటిపారుదలశాఖ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు హాజరయ్యారు. సోమవారం ఉదయం తెలంగాణభవన్‌కు చేరుకున్న హరీశ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నేతలు సంఘీభావం తెలిపారు. పార్టీ శ్రేణులు వెంటరాగా అక్కడి నుంచి బీఆర్‌కే భవన్‌కు చేరుకున్న హరీశ్ కమిషన్ ముందు హాజరయ్యారు. మొత్తం 40 నిమిషాలపాటుసాగిన విచారణలో కమిషన్ అడిగిన 20 ప్రశ్నలకు హరీశ్ సవివరంగా సమాధానమిచ్చారు. పూర్తి ఆధారాలను అందజేశారు. విచారణ అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను హరీశ్‌రావు కలిశారు. › 5

హరీశ్‌కు అండగా గులాబీ దండు

- ఘోష్ కమిషన్ విచారణ నేపథ్యంలో వెల్లువెత్తిన సంఘీభావం.. భారీగా తరలివచ్చిన శ్రేణులు › 4
- అండగా నిలిచిన కేటీఆర్ సహా కీలక నేతలు

తమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కట్టాలని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించి ఏడు ప్యాకేజీలు, 27 భాగాలుగా విభజించి టెండర్లు పిలిచింది. అసలు పనులు మొదలుపెట్టకుండా కాలువల తవ్వకంలాంటి తోక పనులు మొదలుపెట్టింది. కేంద్రం, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా తట్టెడు మట్టి తీయలేదు. తెలంగాణ నుంచి మంత్రులుగా ఉన్న కోమటిరెడ్డి, ఉత్తమ్ పట్టించుకోలేదు. ఇదే విషయాన్ని నేను ప్రస్తావించిన. -హరీశ్



మరో దేశంలో కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టును నిర్మించి ఉంటే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేది..కానీ మన దేశంలో మాత్రం రెండు జాతీయ పార్టీల కుట్రలకు కాళేశ్వరం పావుగా మారింది. రెండు పార్టీలు ఎన్నికుట్రలు చేసినా ప్రజలు నమ్మబోరు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రయోజనాలు తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. -కేటీఆర్

కేసీఆర్‌ను బద్నాం చేసే కుట్ర

- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై కాళేశ్వరంపై అభాండాలు › 4
- కుసంస్కారంతో రెండు పార్టీల కుత్సిత రాజకీయాలు
- మంత్రివర్గ ఆమోదంతోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ట్రయాంగిల్ హాట్ స్టోరీ!

అవినీతిపై ఢిల్లీకి ముఖ్యనేత, ఇద్దరు మంత్రుల పరస్పర ఫిర్యాదు

కాంగ్రెస్ అధిష్ఠానానికి చేరిన ఆర్థిక శాఖ, సివిల్ సప్లయ్, మున్సిపల్‌శాఖల్లో జరిగిన అవినీతి వ్యవహారాల చిట్టా ఒకరిపై ఒకరి ఫిర్యాదు.. ముగ్గురి బాగోతం బట్టబయలు రేవంత్‌కు ఢిల్లీలో మళ్లీ ముఖం చాటేసిన రాహుల్‌గాంధీ మంత్రుల శాఖల మార్పుపై కాంగ్రెస్ నాయకత్వం కసరత్తు కేసీ వేణుగోపాల్‌తో సీఎం చర్చలు.. నేడు ఖర్గేతో భేటీ

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ): మంత్రివర్గ విస్తరణ జరిగి 24 గంటలు గడిచిన తర్వాత కూడా శాఖల కేటాయింపు తతంగం ఇంకా పూర్తికాలేదు. శాఖల కేటాయింపు వ్యవహారం కాంగ్రెస్‌లో కొత్త కుంపటి రాజేస్తున్నట్టే కనిపిస్తున్నది. పలువురు కీలక నేతలకు సంబంధించిన శాఖల్లో జరుగుతున్న ›7వ పేజీలో

బస్‌పాస్ చార్జీల భారీ వడ్డన

20 శాతానికి పైగా పెంచిన ఆర్టీసీ

- విద్యార్థులు, చిరుద్యోగులపై పెనుభారం
- ఆందోళనలకు సిద్ధమైన విద్యార్థి సంఘాలు
- పెంపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు › 9
- ప్రభుత్వ జీవో మేరకే పెంపు నిర్ణయం: ఆర్టీసీ

బీజేపీ ఎంపీలున్న చోట మంత్రులేరి?

- రాష్ట్రంలో ఆరు లోక్‌సభ నియోజకవర్గాల్లో విచిత్ర పరిస్థితి
- కాంగ్రెస్, బీజేపీ అవగాహనలో భాగమేనంటున్న ప్రజలు › 7
- ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్‌కు మొండిచేయి

మిస్ బిహేవ్‌పై సోనియా ఫైర్

ఆడబిడ్డకు అవమానంపై కాంగ్రెస్ అగ్రనేత ఆగ్రహం

- మిస్ ఇంగ్లండ్‌తో అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై చర్యలేవి?
- అలాంటి అసహ్యకరమైన నాయకుడిని మీరెలా ఉపేక్షించారు?
- ఆడపిల్లలను పిలిచి బాధ్యతలేని వ్యక్తి పక్కన కూర్చోబెడతారా?
- రాష్ట్ర ముఖ్యనేత సన్నిహితుడికి ఫోన్‌చేసి సోనియా చీవాట్లు
- ఆ వ్యక్తి రాజకీయ సంబంధాలు, పారుగు రాష్ట్రాల్లో పాత్రపైనా ఆరా
- హైదరాబాద్‌లో అవమానంపై సోనియాకు ఫిర్యాదు చేసిన మ్యాగీ
- కాంగ్రెస్‌లో మరింత ముదురుతున్న 'మిస్ బిహేవ్' వ్యవహారం

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ): మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీకి హైదరాబాద్‌లో జరిగిన అవమానంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ చాలా సీరియస్ అయ్యారా? ఆడబిడ్డలను అతిథులుగా పిలిచి అవమానిస్తారా? అంటూ ఆగ్రహించారా? అవుననే అంటున్నాయి విశ్వనీయవర్గాలు. సోమవారం ఉదయం రాష్ట్ర ›7వ పేజీలో

సోమవారం గద్వాల కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న పెద్ద ధన్వాడ గ్రామస్థులు, బాధిత రైతులు

తప్పుడు కేసులు ఎత్తివేయాలి

› 2

- రాజోళి రైతులపై పోలీసుల దాష్టీకం
- ఎస్సై, పోలీసులపై చర్యలు తీసుకోండి
- కలెక్టర్‌కు పెద్ద ధన్వాడ గ్రామస్థుల వినతి

సన్నాలకు సున్నా బోనస్

రైతులకు సర్కారు › 3

రూ.1,110 కోట్ల బకాయి

- ధాన్యం అమ్మి నెల దాటినా రాని పైకం
- బోనస్ కోసం రైతుల ఎదురుచూపులు

స్థానికానికి ఇదే అదను!

- రెండు నెలల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు
- రైతుభరోసా వేసి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం
- జూన్, జూలైలో రైతులు, కూలీలు పూర్తిగా సాగు పనుల్లో నిమగ్నమై ఉండటమే కారణం
- రాజకీయాలపై ఆసక్తి చూపబోరని అంచనా
- క్యాబినెట్ భేటీలో మంత్రుల మధ్య చర్చ › 9